# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 12, డిసెంబర్ 2023 పేజీలు - 8


## స్వామివారి సేవలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం యాదాద్రిశ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. మొదటగా ఆలయ సంప్రదాయ ప్రకారంగా స్వాగతం పలికిన అర్చకులు. ఆలయంలో స్వయంభు మూర్తుల దర్శనం, సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు.వేద ఆశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటంతో కూడిన జ్ఞాపకను అందజేశారు. వీరి వెంట సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, సైదాపురం ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, కానుగు బాలరాజ్, ముక్కెర్ల మల్లేష్ పలువురు కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు.

# వస్తు వస్తూనే రెండు మంచి పథకాలను ప్రారంభించుకున్నాం

★ "ఆరు గ్యారంటి"పథకాలలో రెండు పథకాలపై మొదటి సంతకం

★ ఆరోగ్య శ్రీ పథకంను రూ।। 10లక్షలకు పెంపు

★ భువనగిరికి త్వరలో పెద్ద స్టేడియం నిర్మాణం

★ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



యాదాద్రిభువనగిరి, సూర్యప్రతినిధి : 40 సంవత్సరాల చరిత్రను తిరగరాసి భువనగిరి గడ్డ.. అనిల్ అడ్డగా మార్చుకున్న నూతన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి. భువనగిరి నియోజక వర్గ ప్రజల ఆశలను అనుగుణంగా కాంగ్రేస్ ప్రభుత్వ పాలన ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం భువనగిరి పట్టణంలో కాంగ్రేస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదటి సంతకంను తెలంగాణ ప్రజల సౌకర్యార్థం రెండు పథకాలు ఒకటి మహిళలకు ఉచిత బస్ సౌకర్యంను రెండవది రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంను కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రారంబించినారు. మొదటగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఎరియా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీని మిగతా 2లో

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నల్లగొండ జిల్లా బ్యూరో

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ,పశు సంవర్ధక శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డి.ఆర్.డి.ఓ, వివిధ శాఖలకు దరఖాస్తులు అందజేశారు.

# రాజీవ్ ఆరోగ్య శ్రీ సేవలు 10 లక్షలకు పెంపు

## పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను ప్రస్తుతం ఉన్న 5లక్షల పరిమితిని 10లక్షల వరకు పెంచుతున్నట్లు స్థానిక కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సేవలకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మానిఫేస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలలో మొదటి విడతగా ఆర్‌టీసీ బస్సులలొ మహిళలకు ఉచిత ప్రయాణం మరియు తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్న వారికి 10లక్షల వరకు ఆరోగ్య శ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలన గ్యారెంటి పథకాలను కుడా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి తోలి డిప్యూటి చైర్మన్ నేతి విధ్యాసాగర్, డిఎమ్‌హెచ్‌ఓ, డిసీహెచ్‌ఎస్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజార్ల శంభయ్య, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కట్టంగూరు ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, కేతేపల్లి యంపీపీ పెరుమాళ్ల శేఖర్, స్థానక కౌన్సిలర్స్, హస్పిటల్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు

- మల్లేపల్లి సర్పంచ్ అభ్యర్థిని పార్టీనే ప్రకటిస్తుంది
- వ్యక్తిగత ప్రకటనలు చెల్ల నెరవు
- అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీ నాయకులు
- సొంతం ఊళ్ళోనే చెల్లని రూపాయి
- మండల ప్రజా ప్రతినిధి పై కాంగ్రెస్ నాయకుల గురు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : చల్లని రూపాయికి గీతలు ఎక్కువ అన్న చందంగా నిన్న గాక మొన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ములు అప్పుడే పెరిగిపోయాయి అన్న చందంగా గ్రూపు తగాదాలు, అసంతృప్తి జ్వాలలు బహిరంగంగానే వెలు పడుతున్నాయి. తానే ముందు వరుసలో వున్న చందంగా చెప్పుకోవడానికి పత్రికల్లో ప్రకటనలు వెలువడడంతో కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు, తగాదాలు మిన్నంటాయి. రాబోయే సర్పంచ్ ఎన్నికలలో కొండమల్లేపల్లి సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పార్టీ తరపున కొండమల్లేపల్లి పట్టణం నుండి ఎంతో మంది ఆశవహులు ఉన్నప్పటికీ పక్క ఊర్ల నుండి నాయకులను అద్దెకు తీసుకొచ్చు కొనే పరిస్థితి ఏమి రాలేదని, ఈ అద్దె నాయకులు మా మల్లేపల్లి ని పాలించే దుస్థితి ఏమి రాదని, వచ్చిన వారికి డిపాజిట్ కూడా ఇవ్వమని తెగేసి చెప్పే అంత స్థాయికి దిగజారడం ఎంతవరకు కరెక్టో అని ప్రశ్నిస్తున్నారు. ఇకపై రాబోయే ఏ ఎన్నిక అయినా మల్లేపల్లి నుండి స్థానిక ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉంటుందని పార్టీ నాయకులు తెగేసి చెబుతూ ప్రకటనలు ఇచ్చుకునే వారికి చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరైనా పార్టీలో ఉంటూ పార్టీ లైన్‌కి కట్టుబడకుండా సొంత నిర్ణయాలను వార్త పత్రికల ద్వారా తెలపడం మంచిది కాదని, స్వతంత్ర అభ్యర్థి అయితే ఇష్టానుసారం ప్రకటన ఇచ్చుకోవచ్చుని, కానీ ఒక పార్టీలో ఒక ప్రజా ప్రతినిధి అయ్యి ఉండి పార్టీ నియమాలకు కట్టుబడకుండా, పట్టణ నాయ కులు, పార్టీ ముఖ్యలతో చర్చించకుండా ఇష్టానుసారం వ్యవహారిస్తే తగిన బుద్ధి చెప్పే పరిస్థితులు వస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ ఆరోపిస్తున్నారు. అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. ఒకవేళ ఒంటెద్దు పోకడలు పోయి స్థానికుడికి కాకుండా వేరే ఊరు వాళ్లని అభ్యర్థిగా ప్రకటిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, దగ్గరుండి ఓడగొట్టి పంపిస్తామనీ కొందరు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో స్థానికులు, సీనియర్ నాయకులు కష్టపడి గడప గడపకు తిరిగి తమకున్న పరిచయాలతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతీ బూత్ నుండి మెజారిటీ తెప్పించామని వేరే ఊరి వాళ్ళు వచ్చి ప్రచారం చేస్తే ఈ మెజారిటీ రాలేదని ఇది గుర్తుపెట్టుకోవాలని విమర్శిస్తూ కాంగ్రెస్ నాయకుల మధ్య సోమవారం అక్కడక్కడ చర్చకు వచ్చినట్లు సమాచారం. కాంగ్రెస్ నాయకుల కొంతమంది మాటల్లోనే మేము కష్టపడి కట్టుకున్న ఇంట్లోకి ఇతరులు వచ్చి దూరుతామంటే చూస్తూ ఊరుకోమని, ఈ విషయాన్నీ పార్టీ పెద్దలు, ఎమ్మెల్యే దగ్గరికి కూడా తీసుకెల్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

సూర్య



### భువనగిరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే కుంభంకు ఘన సన్మానం



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి ఎలిమినేటి కుమార్ ఆద్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్బంగా కుమార్ మాటలాడుతు గత 40 సంవత్సరాల చరిత్రను తిరగరాసి కాంగ్రేస్ పార్టీ జెండాను భువనగిరి గడ్డపై ఎగరవేసిన మంచి నాయకుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అని కోనియాడినారు. సంఘం తరుపున అభినందనలు తెల్పారు. ఈ సన్మాన కార్యక్రమములో సంఘం కోశాదికారి బింగి రాములు, గౌరవ అధ్యక్షులు బడుగు నర్సింహ,సేవా సంఘం అధ్యక్షులు అమృతం అంజనేయులు, కనకరాజు, పలువురు పద్మశాలి సంఘం నాయకులు, పెద్దలు పాల్గోన్నారు.

# "ఇండియా న్యూస్ "తెలుగు చానల్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ నరసింహ సారధ్యంలో యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో "ఇండియా న్యూస్" తెలుగు చానల్ ప్రారంబం సందర్బంగా ముఖ్య అతిదిగా భువనగిరి కాంగ్రేస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి విచ్చేసి ప్రారంబించినారు. ఈ సందర్బంగా నరసింహ మాటలాడుతు ముందుగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాధంలు తెల్పారు.

# మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - ఎండీ ఇమ్రాన్



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వేంటనే పరిష్కరించాలని ఎఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా మాటలాడుతు సోమవారం తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం చ్చిన హమీలలో ఆరోగ్య శ్రీ పధకం ప్రారంబించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే కుంభం వారి విన్నపాని మనించి సమస్య పరిష్కరిస్తానని, హమీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో సామల శోభన్ బాబు, గుండు వాణి, అండాలు, సుగుణ, కృష్ణవేణి తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి శుభాకాంక్షలు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావులు సోమవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించారు.

# రాయినిగూడెం అంగన్వాడీ సెంటర్‌కి దోసపాటి గణేష్ బొమ్మలు బహుకరణ



గరిడేపల్లి, మేజర్ న్యూస్ ః గరిడేపల్లి మండలంలోని రాయిని గూడెం గ్రామంలో సెకండ్ అంగన్వాడీ సెంటర్‌కు యువతలో చైతన్య, వికాసం, నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దోసపాటి గణేష్ రాయినిగూడెం గ్రామంలోని రెండో ఐసిడి ఎస్ సెంటర్ అయినటువంటి అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు దోసపాటి గణేష్ బొమ్మలు బహుకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం వర్కర్స్ మాట్లాడు తూ అడిగితేనే ఇవ్వని నేటి సమాజంలో అడగకుండానే మా అంగన్వాడీ కేంద్రానికి పిల్లలు ఆడుకోవడానికి బొమ్మలు బహూకరించారు అందుకు దోసపాటి గణేష్‌కి మా అంగన్వాడీ సెంటర్ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. వీరి సేవలు ఈ విధంగా ఇంకా మరెందరికో స్ఫూర్తిదాయకం కావాలని మనసారా కోరుకుంటున్నామని, ఇటువంటి స్వంత ఖర్చులతో స్వచ్ఛదంగా ఎన్నో రకాల సహాయసహకారలు అందస్తూ ఆర్ధిక తోడ్పాటు అందిస్తున్న దోసపాటి గణేష్ నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా చేగువేరా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు దోసపాటి గణేష్ మాట్లాడుతూ మనం ఎన్ని ఉద్యోగాలు పదవులు సంపాదించిన అందులో ప్రతి ఒక్కరూ ఎంత సంపాదించినా మనం సేవా గుణం కలిగి మన తోటి మనిషిని మనిషిగా గుర్తిస్తూ ఆపదలో ఉన్న మన తోటి మనిషిని ఆదుకోవాలని ఆయన తెలిపారు.

# వస్తు వస్తూనే రెండు మంచి పథకాలను ప్రారంబించుకున్నాం

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రారంబించి మాటలాడుతు తెలంగాణకు గతంలో కాంగ్రేస్ ప్రభుత్వం రూ॥5లక్షలతో ప్రారంబించినదని,నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ॥10లక్షలతో 1672 చికిత్సలకు వర్తింప చేసారని తెల్పారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా ఆంబులెన్సులను ఇంకా ఎక్కువ పెంచాల్సిన అవసరం ఉన్నదని, వాటికి డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. మరిన్ని రోగాలకు ఈ పథకం వర్తిం చేసే విధంగా రాబోయో రోజులలో ప్రభుత్వం ముందుకు వస్తుందని తెల్పారు. ఆనంతరం భువనగిరి బస్టాండ్‌లో అధికారులతో కలసి మహలక్ష్మి పధకంను అనగా ఉచిత బస్ సౌకర్యంను ప్రభుత్వం కల్పించినదని, దీనిని కూడ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో టిపిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, టీపీ సీసీ డెలికెట్ తంగళ్లపల్లి రవి కుమార్, మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రేస్ సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, ఎన్‌ఎస్‌యూఐ భువనగిరి ఆసేంబ్లీ అధ్యక్షులు ఆవైసి చిస్తీ, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు శ్రవణ్ కుమార్ ఎంపిక



మోత్కూర్, మేజర్‌న్యూస్ః నల్లగొండ లోని చర్లపల్లి సేయింట్ మేరీ హై స్కూల్ లో ఈ నెల 9,10న నిర్వహించిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో స్థానిక సేక్రడ్ హార్డ్ హైస్కూల్ కు చెందిన సిహెచ్ శ్రవణ్‌కుమార్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం.తానయ్య తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పీఈటీలు ఎం యాదయ్య, చాంద్ పాషాతో పాటు, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

# సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తాం

### జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అందేలా కృషి చేస్తామని, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు సంక్షేమ పథకాలను తారతమ్యం లేకుండా అర్హులకు అందే విధంగా కృషి చేస్తామని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు,సూచనలు చేస్తూ సహకారం అందించాలని, జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, పంచాయతీ రాజ్ ఏ.ఈ బోయ గాలయ్య, ఎంపిటిసి సభ్యులు మాదూరి జ్యోతి రామచంద్ర రావు,బడుగు రమేష్, సర్పంచ్ ల ఫోరం మండల అద్యక్షులు గుత్తా నర్సింహా రెడ్డి, గోదాసు శిరీష పృధ్వీరాజ్, జెల్లెల లక్ష్మమ్మ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

# అయ్యప్ప మాలదారులకు అన్నదానం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం అయ్యప్ప మాలదారులకు భక్తులు సూరపల్లి శివ - పావని దంపతులు మాలదారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కల్లెం నాగరాజు గౌడ్, చేవగొని మహేష్ గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి, పొల్దాస్ రాజేష్, చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్సై యూగేందర్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని గూడూరు టోల్‌గేట్ వద్ద సోమవారం బీబీనగర్ ఎస్సై యూగేందర్ గౌడ్ ఆకస్మికంగా వాహనాల తనిఖీని నిర్వహించారు. హెల్మెట్, వాహన ధ్రువ పత్రాలు లేని పలువురికి జరిమానా విధించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా ఎస్సై యూగేందర్ గౌడ్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు డ్రంక్ ఆండ్ డ్రైవ్ చేయకూడదని, అలాగే ద్విచక్ర వాహన దారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు ఉండాలని లేని యెడల జరిమాన విధిస్తామని తెలిపారు.అదేవిధంగా వాహన దారులకు అవగాహన కల్పించి కౌన్సెలింగ్ ఇచ్చి పెండింగ్‌లో ఉన్న చలాన్లను క్లియర్ చేయడంతో పాటు కొత్త నెంబర్ ప్లేట్లను బిగించామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన ఎమ్మెల్యే



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అన్నెం రమ్య చిత్రపటానికి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవేటి రామారావు, నాయకులు పాల్గొన్నారు.

# యస్.ఐని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : భూ వివాదంలో తలదూర్చి అతి ఉత్సాహం చూపించిన యస్.ఐని సోమవారం ఐ.జి.పి ఆదేశాల మేరకు సస్పెండ్ ఆదేశాలు జారీ చేసినట్లు యస్.పి. అపూర్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ వివాదాలు, సివిల్ విషయాలలో జోక్యం చేసుకోవద్దని ఎవరైనా ఈలాంటి కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. అదేవిధంగా ఎస్ఐపైన అబాండాలు వేయడం సరికాదని కొంతమంది తప్పుదోవ పట్టించారని, సరైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని వివిధ పార్టీల నాయకులు కోరారు.

# బోగారం శివారులో అదుపు తప్పి డిసిఎం బోల్తా



రామన్నపేట, మేజర్ న్యూస్ : మండలంలోని బోగారం గ్రామ శివారులో టిఎస్ 01యుసి7038 నెంబర్ గల సంత్ర పండ్లతో భువనగిరి నుండి చిట్యాలకు వెళ్తున్న డిసిఎం ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించ బోయి అదుపు తప్పి డిసిఎం బోల్తా కొట్టింది, సంఘటన స్థలానికి ఎస్ఐ ఎం.లక్ష్మయ్య చేరుకున్నారు. ఈసంఘటనలో డిసిం డ్రైవర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

## నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక సమారాధన వేడుకలు





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నాడు నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీ రెడ్డి బంధువుల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవాన్ని సోమవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనంద, ఆరోగ్య సందేశాన్ని కార్తీక వన భోజనాలు మనకు చాటిచెబుతాయని అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తున్నామని, ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం అని అన్నారు. భారతీయ ఆయుర్వేదంలో వృక్ష జాతికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. అలాగే కార్తీక వన సమారాధన కేవలం భోజనాలకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు కబుర్లకు ఇది చక్కటి వేదిక అన్నారు. పిల్లలు, పెద్దలలో ఉన్న సృజనాత్మకతను తట్టిలేపే క్రీడలు, నృత్యాలు, సంగీత కచేరీలు నిర్వహించడానికి మంచి అవకాశం ఉందన్నారు. మానవ మనుగడకు వనాలు చేసే మేలు అంతా ఇంగా కాదని, భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలనే నిగూఢ సందేశాన్ని కార్తీక వన సమారాధన అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగా రెడ్డి, డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, పెద్దవూర మాజీ జెడ్పిటీసీ, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పల్ రెడ్డి నరసింహారెడ్డి, ఉలిపాల గోవర్ధన్ రెడ్డి, సంఘం నాయకులతో పాటు రెడ్డి సంఘం మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరితో మగ్గుతున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

## - నేటినుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె - గ్రామాల్లో నిలిచి పోనున్న తపాల సేవలు

## - సెంట్ పెర్సెంట్ సమ్మెలో పాల్గొననున్న ఉద్యోగులు

## - ఎనిమిది గంటల పని దినాలు కల్పించి

## అన్ని రకాల ప్రయోజనాలు అందించాలని సమ్మె



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : 150 ఏళ్ళ చరిత్ర కలిగిన తపాలా ఉద్యోగులు వెట్టి శాకిరితో మగ్గుతున్నారు. కాగా తమ సమస్యల సాధనకై గ్రామీణ తపాలా ఉద్యోగులు నేటి నుండి సమ్మె సైరన్ మోగించారు. ఈ సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లోని బ్రాంచి తపాల కార్యాలయాలు మూతపడనున్నాయి. దేశవ్యాప్తంగా 2 లక్షల 50 వేల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. డివిజన్ స్థాయిలో 317 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న 520 మంది 100% ఈ సమ్మెలో పాల్గొన్నన్నారు. ఈ సమ్మె ద్వారా గ్రామీణ ప్రజలకు తపాల సేవలు నిలిచిపోనున్నాయి. చాలీచాలని వేతనాలతో అటు అధికారుల టార్గెట్లతో సతమతమవుతున్నారు. అతి తక్కువ వేతనంతో కుటుంబాలను సాకలేని పరిస్థితిలో తమకోసం ఏర్పాటుచేసిన కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులను అమలు చేయాలని 1977లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని ఎన్నిసార్లు ఆందోళన చేసిన పోస్టల్ శాఖ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పార్లమెంట్ శీతాకాల సమయంలోనైనా తమ గోడును కేంద్ర ప్రభుత్వం వింటుందని ఏజిడిఎస్యు, ఎన్యుజిడిఎస్యు యూనియన్లు పిజెఎసిఎగా ఏర్పడి ఈ సమ్మెకు సన్నద్ధమైనట్లు గత నెలలోనే తపాల శాఖ డిజి, పోస్టల్ సెక్రటరీకి కేంద్ర సర్కిల్ నాయకులు సమ్మె నోటీసు అందించారు. అయినప్పటికీ పోస్టల్ శాఖను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అనివార్యంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆయా యూనియన్ల నాయకులు తెలిపారు. రూల్ 3 ఏ ప్రకారం రోజుకు నాలుగు నుండి ఐదు గంటల పని దినాలు కల్పిస్తూ విధులు మాత్రం 8 నుంచి 10 గంటలు చేయించుకుంటున్నారని అలా కాకుండా ఎనిమిది గంటల పని దినాన్ని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా అందించి అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన సీనియర్ గ్రామీణ తపాల ఉద్యోగులకు 12, 24, 36సంవత్సరాల సర్వీస్ కలిగినవారికి అదనపు ఇంక్రిమెంట్లు అందించాలని, ఉద్యోగితో పాటు కుటుంబాలకు ఆరోగ్యపరంగా హెల్త్ కార్డు అందించి వైద్య సౌకర్యం కల్పించాలని,రిటైర్డ్ అయ్యే ఉద్యోగులకు ఐదు లక్షల గ్రాడ్యుటి, ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, 180 రోజుల సెలవు దినాలను నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని, బిజినెస్ టార్గెట్ల పేరుతో అధికారులు వేధింపులను తొలగించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని, ఇన్సెంటివ్ కమిషన్ పద్ధతి రద్దు చేసి ప్రతి పనిని వర్క్ లోడ్ లోకి తీసుకోవాలని, ప్రతి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్లో సేవలను అభివృద్ధి చేయడం కోసం మొబైల్ డివైజ్ లు ఉపసంహరించి లాప్టాప్ లు ప్రింటర్లు మరియు బ్రాడ్బ్యాండ్ నెట్వర్క్ అన్ని బ్రాంచ్ ఆఫీసులకు కల్పించాలని తదితర డిమాండ్లతో నిరోధిక సమ్మె చేపట్టినట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

***<u>న్యాయమైన డిమాండ్ల సాధనకే సమ్మె – సూర్యాపేట పిజెసిఎ కన్వీనర్ నాగరాజు</u>***

గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసమే నిరవధిక చేపట్టడం జరిగింది. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పర్మినెంట్ చేయాలని గత ఆగస్టు 8న డివిజన్ స్థాయిలో ఒకరోజు, సెప్టెంబర్ 12న సర్కిల్ స్థాయిలో ఒకరోజు, ప్రధాన కార్యాలయ వద్ద నిరసన తెలిపి అక్టోబర్ 4న ఒకరోజు సమ్మె చేయడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం కానీ పోస్టల్ శాఖ కానీ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పట్టించుకోకపోవడంతో అనివార్యంగా నిరుదిక సమ్మె చేపట్టడం జరిగింది. ఈ సమ్మెలో డివిజన్ స్థాయిలో 317 బ్రాంచ్ కార్యాలయాల్లోని 520 మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొంటున్నారు ప్రజలు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు అభినందనలు తెలిపిన ఎంపీటీసీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : నూతనంగా ఎన్నికైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను, నకిరేకల్‌లోని స్వగృహంలో, రామన్నపేట ఎంపిటిసి సభ్యురాలు వనం హర్షని చంద్రశేఖర్ కలిసి శాలువాతో సత్కరించి, పూల బోకే అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. రామన్నపేట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు మినుముల సందీప్ కుమార్, తెల్ల శేఖర్, పెద్ద బోయిన గోవర్ధన్, ఎండి అజారుద్దీన్, కేశవ దాసు ఉదయ్ పాల్గొన్నారు.

సూర్య



# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కుంభంను కలిసిన పులిగిల్ల బాలయ్య



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా మొదటి సంతకం పెట్టిన రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 10లక్షలకు ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంబించడానికి భువనగిరి పట్టణానికి విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కాంగ్రేస్ పార్టీ తెలంగాణ ఎస్సీ డిపార్ట్మెంట్ పీసీసీ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కలిసినారు. ఈ కార్యక్రమములో బీబీనగర్ మాజీ జెడ్‌పిటిసి సంధ్యగాని బసవయ్య, మాజీ సర్పంచ్ సుక్క స్వామి, భువనగిరి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, బొల్లెపల్లి ఆశోక్, కాంగ్రేస్ పార్టీ మండల కార్యదర్శి కోట స్వామి పాల్గోన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన నాయకులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్లు భవానాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం సచివాలయంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుంగతుర్తి ఎంఎల్ఎ మందుల సామేల్‌ను కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకుల పైళ్ల సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ గోని రామచంద్రు గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గుర్రపు డెక్కను తొలగించిన కాసుల ఆంజనేయులు గౌడ్

బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని మక్తాఅనంతారం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ తన సొంత నిధులతో సోమవారం బునాది గాని కాల్వలో పేరుకపోయిన గుర్రపు డెక్క ఆకులు,కంపచెట్లను జేసీబీ సహాయంతో తొలగించే పనులను చేపట్టారు. ఈ సందర్భంగా కాసుల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బునాదిగాని కాల్వలో గుర్రపు డెక్క ఆకు ఎక్కువగా ఉండి దిగువ ఉన్న రైతులకు సాగు నీరు అందక చాల ఇబ్బందులకు గురువుతున్న విషయం రైతుల ద్వారా తన దృష్టికి వచ్చిందని వెంటనే తన సొంత నిధుల నుండి గుర్రపు డెక్కను తొలగించే కార్యక్రమం చేపట్టానని రైతులకు ఎల్లవేళ్లల అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో ప్రత్యేక పూజలు ఆలయ సన్నిధిలో

# కొణతం చిన్న వెంకటరెడ్డికి ఘనంగా సన్మానం







నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ శివాలయం ఆలయ ధర్మక్త రాచకొండ రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శివాయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డికి శివాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చిన్న వెంకటరెడ్డిని శాలువాతో ఆలయ ధర్మకర్త రాచకొండ రామ కోటేశ్వరరావు ఘనంగా సన్మానం చేశారు. నెల రోజుల నుంచి కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయ కమిటీ సభ్యులు పూజారి శివయ్య ప్రత్యేక పూజలు చేస్తూ గోత్రనామాలు చదువుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారి పూజా కార్యక్రమంలోపట్టణ మహిళలు భక్తు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొణతం సీతారాం రెడ్డి, భక్తులు గజ్జల కోటేశ్వరరావు నమోజు శ్రీరాములు పట్టణ ప్రముఖులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బండపాలెం బాలాజీ దేవాలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పూజలు







కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : బండపాలెం బాలాజీ దేవాలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుప్పావై ఉత్సవాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్, అర్చకులు ముడుంబై వేణుగోపాలాచార్యులు, లక్ష్మణాచార్యులు సుదర్శనాచార్యులు, జగన్నాధాచార్యులు, రంగాచార్యులు, నాయకులు పాల్గొన్నారు.

# మాస శివరాత్రి దక్షిణావర్త శంఖములతో మహాన్యాస రుద్రాభిషేకము



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చక స్వాములు స్వామివారికి 108 దక్షిణావృత శంఖములతో ప్రదోషకాలంలో స్వామి వారి స్పటిక లింగానికి మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం ఒక గంటపాటు వైభవంగా నిర్వహించడం జరిగింది. రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహొమం నిర్వహించారు. మాస శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివాలయం నందు కార్తీక మాస విశిష్టత తెలియజేయుటకు ఆకాశ దీప మహొత్సవాన్ని నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్ గీతారెడ్డి, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి శివాలయం టెంపుల్ కే.ఎల్.ఎన్ చారి, చంద్రమౌళి, భక్తులు, పాల్గొన్నారు.



# అభ్యుదయ యూత్ నూతన భవనానికి శంకుస్థాపన

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధిలోని రామ్ నగర్ లో అభ్యుదయ యూత్ భవనం నిర్మాణానికి యూత్ సభ్యులు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన సంఘం భవనానికి సహకరించిన దాతలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మునుముందు యువజన సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సుల్తాన్ రాజ్, సంఘం గౌరవ అధ్యక్షులు చెవగొని వెంకటేష్ గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, వర్కాల కుమార్ గౌడ్, యూత్ అధ్యక్షులు తొర్పునూరి బాబుగౌడ్, తొర్పునూరి నరసింహ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, కళ్లెం నాగరాజు, తొర్పునూరి లింగస్వామి, చెరుకు రామ్, ఉష్కాగుల వెంకటేశం, వర్కాల జయరాం, మార్గం నరసింహ యాదవ్, చెరుకు శీను, సాయి, చైతన్య, సందీప్ చారి పాల్గొన్నారు.



# ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు ఈకేవైసీ తప్పనిసరి

## శ్రీ ఆంజనేయ ఇండెన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ తీసుకున్న లబ్ధిదారులు తమ ఆధార్ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకొనవలెనని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డ్‌తో పాటు గ్యాస్ కనెక్షన్‌కు లింకు చేసి ఉన్న మొబైల్‌ను తప్పనిసరిగా తీసుకొని రావాలని మండల కేంద్రంలోని ఆంజనేయ ఇండెన్ గ్యాస్ ఆఫీస్ నందు నమోదు చేయించుకోనవలెనని తెలిపారు. లేనియెడల అన్ని రకాల ఉచిత అర్హతలకు అర్హులు కారని వినియోగదారులకు సూచించారు.

# ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి సన్మానం

## మునిసిపల్ పాలకవర్గం, అధికారులు



కోదాడ, మేజర్‌న్యూస్ : మునిసిపల్ పాలకవర్గం, అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. చైర్ పర్సన్ శిరీష లక్ష్మీనారాయణ, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, పార సీతయ్య, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, గందం యాదగిరి, కొల్లా ప్రసన్న కోటిరెడ్డి, నిరంజన్ రెడ్డి, కర్రి శివ, అధికారులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డ పై బిజెపి జెండా ఎగుర వేస్తాం

## బిజేపీ రాష్ట్ర నాయకులు బచ్చనబోయిన సాయిచరణ్ యాదవ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ పార్టీ బలోపేతంపై జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌ను కలిసి విన్నవించిన బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చనబోయిన సాయిచరణ్ యాదవ్. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో భువనగిరి గడ్డ మీద బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు సాయిచరణ్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో బిజెపి పార్టీ స్థితిగతుల పై, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతం గురించి వివరించినారు. 2024లో రాబోయే పార్లమెంట్ ఏన్నికల దృష్ట్యా పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యాచరణ రూపొందించాలని తరుణ్ చుగ్ దిశ నిర్దేశం చేసారు అని అయన తెలిపారు.

# చదువుల తల్లికి అండగా శాసనసభ్యులు జగదీష్ రెడ్డి

## గిరిజన పుత్రిక పట్ల ఔదార్యం చాటిన గుంటకండ్ల

### ఆర్థిక సహాయం అందజేసి అక్కున చేర్చుకున్న మాజీ మంత్రి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఉన్నత చదువులకు ఆటంకంగా నిలిచిన ఆర్థిక పరిస్థితి తొ దిక్కుతోచని స్థితిలో ఉన్న గిరిజన నిరుపేద విద్యార్థినికి మజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అండగా నిలిచారు. ఆమె విద్యాభ్యాసం పూర్తి అయ్యే వరకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం లాల్ సింగ్ తాండాకి చెందిన బానోతు ఐశ్వర్య చిన్ననాటి నుంచి చదువులో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తూ వస్తుంది. బి.ఎస్.సి నర్సింగ్‌కు గాను ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో సీటు సాదించిన ఐశ్వర్య, వ్యవసాయ కూలీ కుటుంభం కావడంతో ఇతర ఖర్చులు కూడా భరించ లేని స్థితిలో ఉంది. దీంతో అక్కడి స్థానిక నాయకుల ద్వార పరిస్థితి జగదీష్ రెడ్డి దృష్టికి వచ్చింది. ఐశ్వర్య పాటు ఆమె తల్లిని సూర్యాపేటకు పిలిపించిన శాసన సభ్యులు ఐశ్వర్య విద్య పూర్తయ్యే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఐశ్వర్య ఉన్నత విద్య పూర్తయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

***తోటి విద్యార్థులకు ఐశ్వర్య స్ఫూర్తి : జగదీష్ రెడ్డి***

అత్యంత నిరుపేద పరిస్థితుల్లో అనేక సవాళ్లు దాటుకొని చదువులో రాణిస్తున్న ఐశ్వర్య తోటి విద్యార్థులకి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ప్రజ్ఞాపాటవాలు ఎవరి సొత్తు కాదని, కృషితో ఏలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చనే విషయాన్ని ఐశ్వర్య నిరూపించిందని అన్నారు. ఐశర్య లాంటి ఒక అద్భుతమైన టాలెంట్ ఉన్న ఆడబిడ్డకి అండగా నిలవడం తనకు అత్యంత సంతోషాన్ని, సంతృప్తిని ఇస్తుందని అన్నారు. వైద్య రంగం లొ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

***జగదీష్ రెడ్డికి ఐశ్వర్య ధన్యవాదాలు***

తన నర్సింగ్ విద్యకు సాయమందించిన జగదీశ్ రెడ్డికి ఐశ్వర్య ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగదీషన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని, వైద్యరంగంలో ప్రజలకు సేవ చేసి, మా ఎమ్మెల్యే జగదీషన్న తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఐశ్వర్య పేర్కొన్నారు.

# నేనావత్ సూర్యనాయక్ మృతి చాల బాధాకరం

## మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని పాలెం తండా చెందిన నేనావత్ .సూర్య నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పాలెం తండాలో సూర్య నాయక్ మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నేనావత్ సూర్యనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య నాయక్ మృతి పార్టీ లోటు అని ఆయన అన్నారు. పార్టీ పరంగా అండగా ఉంటాం అని ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పాలెం తండా ప్రజలు, బంధువులు తదితరులు ఉన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాద గిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహా స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 41,98,656.

# రెండు గ్యారెంటీలను ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే

## తెలంగాణ రాష్ట్రంలో ఆలేరును నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తా : బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగరి జిల్లా ఆలేరు పట్టణంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు గ్యారెంటీలను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఆరోగ్యశ్రీలో ఉన్న 5లక్షలు నుండి 10 లక్షలకు పెంపును బ్రోచర్స్ ద్వారా ప్రారంభించారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో ఉన్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని జెండా ఉపి ప్రారంభించారు. మహిళలతో కలసి బస్సులో ప్రయాణం చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి సన్మానం

## సిరి అపార్ట్‌మెంట్ వాసులు







కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : 6వ వార్డులో ఉన్న సిరి అపార్ట్‌మెంట్ వాసులంతా కలిసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షుడు అక్కుల ఇంద్రసేనారెడ్డి, సుధీర్, వీరారెడ్డి, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, శంకర్, నర్సింహారెడ్డి, సురేష్ చంద్ర, ఉప్పుగండ్ల సరోజ శ్రీనివాసరావు, వేనేపల్లి చందర్ రావు, మహబూబ్ జాని, ఎర్నేని బాబు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ, పాండురంగారావు, వంగవేటి రామారావు, బుర్రా ప్రమోద్ రెడ్డి, గుళ్లపల్లి సురేష్, పార సీతయ్య, కౌన్సిలర్లు కోటిరెడ్డి, హనుమంతరావు, కొండల్ రెడ్డి, సామినేని ప్రమీల రమేష్, మురళి, సుబ్బారావు, చందర్ రావు, మహేంద్ర, ప్రభాకర్ రెడ్డి, మందలపు శేషు, నలజాల శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల విలువధారిత ఉత్పత్తులపై షెడ్యూలు కులాల

# మహిళలకు ఉచిత శక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః కృషి విజ్ఞాన కేంద్రం(ఐసిఎఆర్), గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లాలో డిసెంబర్ నెల, 3వ వారంలో 25 మంది గ్రామీణ యువతులకు, మహిళలకు మూడు రోజుల పాటు చిరుధాన్యాలతో విలువదారిత ఉత్పత్తుల తయారీపై ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్.సుగంధి ఈ శిక్షణకు 20నుడి 45 సంవత్సరాల వయసు ఉండాలి అని ఈ కార్యక్రమంలో బేకరి ఉత్పత్తులు అయిన బిస్కట్లు, కేక్స్, దిల్ పసందు, రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు తో వివిధ రకాల లడ్డులు, మురుకులు, చెక్కలు మొదలైన వాటి తయారీ పై శిక్షణ ఇవ్వబడును. కావున ఆసక్తి గల వారు మీ యొక్క పేరు, గ్రామం, ఆదార్ కార్డు, వివరాలు తెలియజేస్తూ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. **సంప్రదించాల్సిన చిరునామా :** ఎన్.సుగంధి, గృహ విజ్ఞాన శాస్తవేత్త, ఫోన్.నం. 9550011056ను సంప్రదించి నమోదు చేసుకోగలరు.

# నేడు ఎమ్మెల్యే రాక

గుండాల, మేజర్‌న్యూస్ ః ఆలేరు ఎమ్మెల్యేకు ఆత్మీయ సమ్మేళనం, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు గుండాల మండల కేంద్రంలోని హైమవతి ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి తెలిపారు. సర్పంచులు,ఎంపిటీసీలు, పార్టీ అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను రద్దు కోసం జరిగిన పోరాటంలో రైతు సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని పోరాట విరమణ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం పంపడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులలో 13 నెలల పాటు సాగిన చారిత్రాత్మక రైతుల పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ 2021 డిసెంబర్ 9న సంయుక్త కిసాన్ మోర్చాకు రాతపూర్వకంగా రాసిచ్చిన ఒప్పందం ప్రకారం రైతు పోరాటానికి సంబంధించిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించుకునేందుకు యూపీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతాలలోని దాని సంస్థలు ఉపసంహరించు కుంటాయని హామీ ఇచ్చారని తెలిపారు. 2023 నవంబర్ 29 న ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెల్లవారుజామున రెండు గంటలకు యుద్వీర్ సింగ్ నుఅక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. 2023 డిసెంబర్ 7న అర్జున్ బలియాన్‌ను నేపాల్‌కు వెళ్లకుండా న్యూఢిల్లీ విమానాశ్రయంలో అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ మూలధనం కేంద్ర వ్యవసాయాన్ని కార్పోరేకరించడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల ప్రయోజనాలు పరిరక్షించేందుకు జరిగిన రైతుల పోరాటం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం జరిగిన పోరాటం వంటి దేశభక్తి ఉద్యమం అని అన్నారు. మూడు కార్పోరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని కేంద్రంపై 13 నెలల పాటు పోరాటం చేసి విజయం సాధించడం జరిగిందని అన్నారు. ఆ సందర్భంలో సంయుక్త కిసాన్ మోర్చా కు రాతపూర్వక ఇచ్చిన హామీలను ఉల్లంఘించకుండా ప్రతీకార చర్యకు దూరంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని భారత రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని కోరారు. రైతు ఉద్యమకారులపై కేసులు బనాయించేందుకు కుట్ర పన్నిన ప్రతీకార ధోరణితో వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల, రైతు సంఘం జిల్లా కార్యదర్శుల కున్ రెడ్డి నాగిరెడ్డి, గురజా రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, బండ శ్రీశైలం, వస్కుల మట్టయ్య, జక్కల నరసింహ, కుంభం కృష్ణారెడ్డి దేవిరెడ్డి అశోక్ రెడ్డి, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండెంపల్లి సరోజ, జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కుడుతాల భూపాల్, వస్కుల సైదమ్మ, డి మోహన్, పి.కాశీ, బైరు సత్తయ్య, పాండరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుంభం విజయం సాధించిన సందర్భంగా అన్నారం

# దర్గాలో మొక్కు చెల్లించిన రావుఫ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని అన్నారం గ్రామంలో వెలిసిన అన్నారం షరీఫ్ దర్గాలో పూల చాదర్ సమర్పించి పతేహాలు ఇచ్చి మత పెద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రవుఫ్ మాట్లాడుతూ కుంభం గెలుపు కోసం అన్నారం షరీఫ్ దర్గాలో లో మొక్కానని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఈరోజు అన్నారం దర్గాలో మొక్కు తీర్చుకున్నాని తెలిపారు అంతేకాకుండా భువనగిరి ఖిల్లా పై 40 సంవత్సరాల చరిత్ర తిరగరాసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కుంభం అభిమానులు నాగేల్లి వలి,మారగోని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనపుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనపుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది- అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి-కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి - కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృాఎతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యామైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృాఎహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హౌం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీవుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకుపోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకోని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం. నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే.

# పతకాలు సాదించిన కోఫోకాన్ కరాటే విద్యార్థులు



కోదాడ, మేజర్‌న్యూస్ : శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన కోఫోకాన్ కరాటే విద్యార్థులు పోటీల్లో పలు పతకాలు సాధించినట్లు కోచ్ మాధవీలత తెలిపారు. సాన్వి, లక్ష్మీ ప్రసన్న, గౌతమ్ సాయి, భాను, రాణి, వైభవి, మనోజలు పలు పతకాలు సాధించినట్లు వివరించారు. వీరంతా కుంగ్‌ఫూ గ్రాండ్ మాస్టర్ పి మురళీకృష్ణరాజు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్నట్లు వివరించారు.

# మామిడి రాములు మృతి బాధాకరం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మామిడి రాములు మృతి బాధాకరమని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మామిడి రాములు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు మండాది నాగేష్, మామిడి అంజయ్య, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, పిఎసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, పొదిల నాగార్జున, గ్రామశాఖ అధ్యక్షులు నకిరేకంటి భార్గవ్, మీసాల లింగయ్య, సీనియర్ నాయకులు మైసయ్య, బాలమల్లు సైదులు, దొంతగాని సైదులు, ఎగ్గడి మురళి, రాంబాబు, నాగయ్య, మధు,రాజు, అశోక్, అచ్చయ్య, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ రవి యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా కోటి దీపోత్సవ కార్యక్రమం

- రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పాల్గొన్న వందలాది మంది భక్తులు
- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
- ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఊరే లక్ష్మణ్







చింతపల్లి, మేజర్‌న్యూస్ : కార్తీకమాసం చివరి రోజు మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు సోమవారం సాయంత్రం కోటి వత్తులతో కార్తిక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ మాట్లాడుతూ కోటి వత్తులను శ్రీశైలం నుంచి తెప్పించామని ఇది గోడకండ్ల గ్రామ ప్రజలకు, మాల్ వి.టి నగర్ ప్రజలకు, భక్తులకు ఇది శుభసూచకమని వారు అన్నారు. ఊరే శ్రీదేవి లక్ష్మణ్, వారి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, సత్యసాయి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, కిరాణా అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్తులు, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి డిమాండ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లగొండ అడిషనల్ కలెక్టర్‌కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల పూర్తయి ఆరోనెల నడుస్తున్న నేటి కూడా వేతనాలు చెల్లించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్ వచ్చి ఉన్నప్పటి కూడా కాంట్రాక్టర్ చెల్లించకుండా కాలేజీ ప్రిన్సిపాల్ తాత్సరం చేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కనీస వేతన చట్టం జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేవలం 6000 మాత్రమే చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మరోవైపు టెండర్లు వేసి సంవత్సరం అవుతున్న నేటి కూడా పూర్తి చేయకుండా కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు కోర్టు పేరు చెప్పి ఎంతకాలం కొత్త టెండర్లు పూర్తి చేయకుండా కార్మికులకు అన్యాయం చేస్తారని ప్రశ్నించారు మెడికల్ కాలేజీ యాజమాన్యంపై, ప్రిన్సిపాల్ పై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని దేవేందర్ రెడ్డి కోరారు. ఐదు నెలలుగా వేతనాలు లేక కార్మికులు ఇంటి అద్దెలు కట్టలేక, పిల్లల ఫీజులు కట్టలేక, కుటుంబం గడపడం చాలా భారం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌ని ఎన్నిసార్లు అడిగినా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపటం లేదని విమర్శించారు. సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వీ.లింగయ్య, కే.స్వర్ణ, విజయ, మమత, టి.లక్ష్మి, అన్నపూర్ణ, జి.మంగమ్మ సిహెచ్ అండాలు ఏం.కరుణ, ఏ.కనకమహాలక్ష్మి చంద్రమ్మ ఆర్ కవిత ఎం విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారు మ్రోగిన దేవాలయాలు

## చివరి రోజు పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కార్తీక మాసం చివరి రోజు ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయినాయి. వేకువ జామున నాలుగు గంటల నుండి ఆలయాలలో భక్తులు శివయ్యకు పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఊరే శ్రీదేవి లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఉన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోడకొండ్ల భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలన్ని శివనామ స్మరణతో మారిమొగిపోయినాయి. మహిళలు దేవాలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయములో నిత్య అన్నదాన కార్యక్రమములో భాగంగా సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్ర మం కోనంగి రామారావు – చంద్రమ్మ దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారులకు అన్నదానము నిర్వహించడము మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, గురుస్వాములు తూర్పాటి శంకర్ స్వామి, చింతల సాయిలు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి స్వామి, కాంశెట్టి భాస్కర్ స్వామి, దేవరపల్లి గోవర్ధన్ స్వామి, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుధర్శన్,ఉష్కాగుల నాగరాజు, బొడ్డు రాజేందర్ రెడ్డి, గంట నాగరాజు, దొనకొండ కృష్ణ, బోరెం వెంకటరెడ్డి తదితర భక్తులు పాల్గన్నారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో ఒక్క బెల్టు షాపు లేకుండా చేస్తాననడం హర్షనీయం

## యూత్ కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాసన సభ్యుడిగా ఎన్నికైన మొదటిసారి మునుగోడు కు వచ్చిన సందర్భంగా. చౌటుప్పల్ మండలంలో ఉన్న కాలుష్యకార కంపెనీలపై తగిన చర్యలు తీసుకుంటామని, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బెల్టు షాపులను లేకుండా చేస్తారని హామీ ఇచ్చినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చౌటుప్పల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్ అన్నారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ మునుగోడులో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారని మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని రాజగోపాల్ రెడ్డి చెప్పడంతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చౌటుప్పల్ మండలం కాలుష్య కోరల్లో చిక్కుపోయి భావితరాలకు ప్రశ్నార్ధకంగా మారిందని,బెల్టు షాపుల వల్ల యువత చిన్న వయసులోనే ప్రాణాపాయ స్థితికి చేరుతుండడంతో వీటి రెండిటిపై తక్షణమే చర్యలు చేపడతానని హామీ ఇవ్వడంతో ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుడుగా ఎన్నికైనందుకు ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య


# దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలి

## బిజెపి లాలూ నాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గంలోని చిత్రియాలా, చెర్కుపల్లి, పద్మట్ పల్లి, గోడుకొండ్ల (మాల్)గ్రామ పంచాయితీలను మండలాలుగా ఏర్పాటు చేయాలనీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లాలు నాయక్, వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గం అయినటువంటి దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలో 11 మండలాలు 1 మున్సిపాలిటీతో అతిపెద్ద రెవిన్యూ డివిజన్‌గా ఉన్నది. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధికి నోచుకోలేదని జిల్లాగా ఏర్పాటు చేయడం వల్ల విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అలాగే మండల కేంద్రాలకు దూరంగా ఉన్నటువంటి గ్రామపంచాయితీలను కలిపి కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలనీ వాటిలో ముఖ్యంగా చందంపేట మండలంలోని చిత్రియాలను, గుండ్లపల్లి మండలంలోని చెర్కుపల్లి, పద్మట్ పల్లి, చింతపల్లి మండలంలోని కొన్ని గ్రామ పంచాయితీలను కలుపుగూ గోడుకొండ్ల (వి.నగర్‌మాల్) లను మండలాలుగా ఏర్పాటు చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏ.టి.కృష్ణ, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి



పోతేపాక సాంబయ్య, డిండి మండల అధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేశ్ యాదవ్, జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, జగదీశ్వర్, ఎర్ర వెంకటేశ్వర్లు, భూతరాజు భరత్, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు జహీర్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు అరాచక, దౌర్జన్య పాలన నుంచి విముక్తి

## గంజాయి రహిత కోదాడకు కృషి

## ఓటర్లకు ధన్యవాదాలు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ, మేజర్ న్యూస్ : తన గెలుపుతో నియోజకవర్గ ప్రజలకు అరాచక, దౌర్జన్య పాలన నుంచి విముక్తి లభించిందని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నీతికి, అవినీతికి మధ్య జరిగిన ఎన్నికల యుద్ధంలో నియోజకవర్గ ప్రజలు తనను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. ఇక నుంచి నియోజకవర్గంలో ఎలాంటి దందాలు ఉండవన్నారు. మట్టి, ఇసుక వ్యాపారాల్లో ఎలాంటి వసూళ్లు ఉండవన్నారు. గంజాయి రహిత కోదాడకు కృషి చేస్తానన్నారు.

***గత ఎమ్మెల్యే అరాచకాలతో అయిదు సంవత్సరాలు విసిగిపోయాం***

***మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు తీవ్ర ఆవేదన***

గత ఎమ్మెల్యే అరాచకాలతో అయిదు సంవత్సరాలు విసిగిపోయామని మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో మాత్రమే విమర్శలు చేసుకునేవాళ్లమని, తర్వాత అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసేవారమన్నారు. కానీ గత ఎమ్మెల్యే మల్లయ్య



కారణంగా నియోజకవర్గంలో తన అధికార బలంతో అందరినీ ఇబ్బందులకు గురిచేశాడని వాపోయారు. మల్లయ్య అరాచకాలకు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన నాయకులు ఏకమై ఆయన ఓటమికి పని చేయాల్సి వచ్చిందన్నారు. ఎర్నేని బాబు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవేటి రామారావు, అల్తాఫ్ హుస్సేన్, పాండురంగారావు, శ్రీనివాసరావు, హనుమంతరావు, జబ్బార్, మాతంగి బసవయ్య, కందుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి





హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో 11.12.2023న సాయంత్రం 04:30 నిమిషాలకు హాలియా పట్టణలో గల ఆర్టీసీ బస్టాండ్ నందు మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు. ఉచిత బస్సు ప్రయానాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. అనంతరం బస్సులో ప్రయాణించే మహిళలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కందిమళ్ళ వీరారెడ్డి, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో డి.ఎం.హాలియా మండల్ తాసిల్దార్ మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి. ఎడమ కాలువ మాజీ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు రాజా రమేష్, జిల్లా కార్యదర్శి పొదిళ్ల కృష్ణ, ఇతర శాఖల అధికారులు, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, టిఎంసిజి వసంత్ కుమార్, పుర ప్రముఖులు, పుర ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, ఆర్.పి.లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బీజీఆర్

నకిరేకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు పరామర్శించారు. నకిరేకల్ మండలంలోని గోల్లగూడెం గ్రామానికి చెందిన ముక్కాముల లింగస్వామి నాన్న,



నాన్నమ్మ ముక్కాముల మల్లయ్య, ముక్కాముల గంగమ్మలు ఇటీవలే ఆనారోగ్య కార ణంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో

# కుంభంకు ఘన సన్మానం



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : ఈసారి శాసన సభ ఎన్నికలలో భువనగిరి పట్టణానికి చెందిన ముస్లీం మైనార్టీ నాయకులు అత్యధిక మోజార్టీ ఇచ్చి, గెలుపులో తమ వంతు పాత్రను కీలంగా మారినామని ముస్లీం కాంగ్రెస్ నాయకుడు టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రదాన కార్యదర్శి రఫీ ఉద్దీన్ గౌరీ తాహేర్ తెల్పారు. ఈ సందర్బంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని పలువురు ముస్లీం నాయకులతో కలసి ఘనంగా సన్మానించుకున్నారు. ముస్లీం మైనార్టీకి పెద్ద పీట వేయాలని కోరారు.

# మా భూమి మాకే చెందాలి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : వరి పైరును కోసుకోకుండా అడ్డుపడుతున్న నక్క వీరస్వామి, లింగరాజు, పూలమ్మ, సుజాతల పైన చర్యలు తీసుకోవాలని నక్క వెంకన్న కుటుంబ సభ్యులు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని ఐలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నక్క వెంకన్న, మాట్లాడుతూ సరే నెంబర్ 214,216లో సుమారు 1.00 ఎకరం భూమిలో వరి పంట సాగు చేసుకున్నాము. కోతకు వచ్చిన వరి పైరును కోసుకోకుండా నక్క సీత రాములు (లేట్)వారి కుమారులైన నక్క వీరస్వామి, లింగరాజు, పూలమ్మ, సుజాతలు మాపై దాడికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, చొరవ తీసుకొని వరి పంట కోసుకునే విధంగా సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నక్క కౌసల్య, శివరాజు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖను కలిసిన కాసుల ఆంజనేయులు గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనే యులు గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.